# కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే..
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- ఎమ్మెల్సీగా ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి
- ఊరూరా బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

ఖానాపురం, మే 23: నిరుద్యోగులు, రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ రవీందర్‌రావు, స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి బుధరావుపేటలో పెద్ది ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గడిచిన పదేళ్లలో రాష్ట్రంలో అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత కేసీఆర్ సర్కార్‌కే దక్కిందన్నారు. ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం.. కేవలం సన్న ధాన్యానికే అని మాట మార్చిందని ఎద్దేవా చేశారు. బిట్స్ పిలానీలో గోల్డ్ మెడలిస్ట్ అయిన రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యం ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రకాశ్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, మస్తాన్, బీ శ్రీనివాస్, లింగయ్య పాల్గొన్నారు.

**ధర్మసాగర్‌లో..**

ధర్మసాగర్ : నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం గురువారం మండలంలోని దేవునూరు, సోమదేవరపల్లె, మల్లక్‌పల్లె, నారాయణగిరి, రాపాకపల్లె, ఉనికిచర్ల, ధర్మపురం తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ యకులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు ప్రచారం నిర్వహించారు. మండలాధ్యక్షుడు మునిగెల రాజు, ప్రభుదాస్, లాల్, బాలరాజ్, రమేశ్, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : ఓట్లు అభ్యర్థిస్తున్న పెద్ది, రవీందర్‌రావు

**గీసుగొండ :** రాకేశ్‌రెడ్డి గెలిపించాలని బీఆర్ఎస్ యూత్ నాయకుడు జూలూరి లెనిన్ అన్నారు. మండలంలోని కొమ్మాల, గీసుగొండ, గ్రేటర్ వరంగల్ 15,16వ డివిజన్‌లోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. మోతీలాల్, నరేశ్, రమేశ్, గణేశ్ పాల్గొన్నారు.

**సంగెం :** రాకేశ్‌రెడ్డి గెలుపు తథ్యమని పట్టభద్రుల ఇన్‌చార్జి కత్తెరపల్లి దామోదర్ అన్నారు. యార బాలకృష్ణ, జున్న రాజు యాదవ్‌తో కలిసి దామోదర్ సంగెంలో ప్రచారం నిర్వహించారు. నిరుద్యోగ భృతి ఇచ్చిన తర్వాతే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ సర్పంచ్ గుండేటి బాబు, చంద్రశేఖర్, బొమ్మల శంకర్, చిర్రా రాజ్‌కుమార్, యార రంజిత్‌కుమార్, కాగితాల ప్రశాంత్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం**

కరీమాబాద్/ఖిలావరంగల్/నర్సంపేటరూరల్/నల్లబెల్లి : వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలు గురువారం ఇంటింటా ప్రచారం చేశారు. ఇందులో భాగంగా వరంగల్ 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో నాయకులు డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కరీంనగర్ డిప్యూటీ మేయర్ హరిశంకర్ పాల్గొన్నారు. అలాగే, ఖిలావరంగల్‌లో 37వ డివిజన్ కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ, నాయకులు బోగి సురేశ్, సంగరబోయిన విజయ్, ఉమేశ్, సుధాకర్, అజిత్, శరత్, ధర్మరాజు, అరుణ్, మంద శ్రీధరెడ్డి, అమర్‌వర్మ, ప్రభాకర్, రాజన్ ప్రచారం చేశారు. అంతేకాకుండా నర్సంపేట మండలంలోని ముగ్దుంపురం, గురిజాల, గుంటూరుపల్లిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యానారాయణ, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ బాధ్యులు, నాయకులు విస్తృత ప్రచారం చేశారు. నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం, కన్నారావుపేట, బజ్జుతండా, గుండ్లపహాడ్, మామిండ్లవీరయ్యపల్లె, పంతులుపల్లెలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో నాయకులు పట్టభద్రుల ఇండ్లకు వెళ్లి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యం ఓటు వేయాలని కోరారు. ప్యాక్స్ చైర్మన్ మురళీధర్‌రావు, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, శ్రీనివాస్‌గుప్తా, బట్టు సాంబయ్య, పవన్, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ధర్మసాగర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**తీన్మార్ మల్లన్న దగాకోరు..**

**నెక్కొండ :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యం ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్సీ ఎన్నికల బీఆర్ఎస్ నర్సంపేట ఇన్‌చార్జి డాక్టర్ రవీందర్ కోరారు. నెక్కొండలో గురువారం క్లస్టర్ ఇన్‌చార్జీలు, బూత్ ఇన్‌చార్జిలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను నట్టేట ముంచిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న దగాకోరన్నారు. ఆయనకు ఓటేస్తే నట్టేట ముంచుతాడన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నెక్కొండ పట్టణ ఎన్నికల ఇన్‌చార్జి, సొసైటీ చైర్మన్ మారం రాము, మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, న్యాయవాది కొమ్ము రమేశ్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి శివకుమార్, సొసైటీ మాజీ చైర్మన్ శివకుమార్, పట్టణ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

## ఎన్నో కుటుంబాలను నాశనం చేసిన మల్లన్న

**వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి**

శాయంపేట, మే 23 : చానల్ పేరుతో భయపెట్టి ఎన్నో కుటుంబాలను నాశనం చేసిన దుర్మార్గుడు, బ్లాక్‌మెయిలర్ తీన్మార్ మల్లన్న అని, అతడిని పట్టభద్రులు ఓడించి బుద్ధి చెప్పాలని వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. శాయంపేటలో గురువారం ఆమె మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అభ్యర్థి దొరకలేదని, బ్లాక్‌మెయిలర్, చానల్ ద్వారా బెదిరింపులకు దిగి పబ్బం గడుపుకునే తీన్మార్ మల్లన్నను నిలబెట్టి ఓటమిని అంగీకరించిందన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఎంత బాధ్యతారాహిత్యంగా ఉందో, సీఎం ఏ పరిస్థితుల్లో ఉన్నాడో పట్టభద్రులు అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లను కూడా దూషిస్తూ ఉంటాడన్నారు. రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్ ఇలా అందరినీ తిట్టడమే మల్లన్న పని అన్నారు. అందుకే సీఎం రేవంత్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసి ఓడిపోతే పీడ పోతుందని చూస్తున్నట్లుగా ఉందని ఆరోపించారు. బీజేపీకి ఓటేయ్యద్దన్నారు. దేశంలో నిరుద్యోగులను మోదీ మోసం చేశారన్నారు. కేసీఆర్ బిట్స్ పిలానీలో గోల్డ్‌మెడల్ సాధించిన రాకేశ్‌రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారని, పట్టభద్రులు ఆయనను గెలిపించాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ తిరుపతిరెడ్డి, మండలాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సుమన్, ప్రసాద్, శ్యాంసుందర్‌రెడ్డి, నందం పాల్గొన్నారు.

## కోర్టులో రాకేశ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

వరంగల్ లీగల్, మే 23 : పార్టీలకతీతంగా తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని ఏనుగుల రాకేశ్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్‌తో కలిసి హనుమకొండ జిల్లా కోర్టులో రాకేశ్‌రెడ్డి ప్రచారం చేశారు. బార్ అసోసియేషన్ మహాత్మాగాంధీ హాల్‌లో ఉమ్మడి వరంగల్ బీఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షుడు గుర్రం వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మండలికి వెళ్లేందుకు మేధావులకు అవకాశం ఇవ్వాలని, తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని న్యాయవాదులను కోరారు. బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి శివరాజ్, సీనియర్ నాయకులు సహోదర్‌రెడ్డి, జనార్దన్ గౌడ్, అబ్దుల్ నబీ, శ్రీరామ్ కిరణ్ కుమార్, నాయిని రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ల సభకు బీఆర్ఎస్ నేతల హాజరు

హసన్‌పర్తి, మే 23 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయి గ్రాడ్యుయేట్ల సభను గురువాం హంటర్‌రోడ్డులోని సీఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం నిర్వహించిన ఈ సభకు 66 డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, రమేశ్, యుగేందర్, కుమార్ పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- ఎంజీఎం దవాఖాన సందర్శన

కాశీబుగ్గ, మే 23 : ఎంజీఎం దవాఖానలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన ఎంజీఎంను సందర్శించి, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ రాంకుమార్‌రెడ్డి, హెచ్‌వోడీలను కలిసి మాట్లాడారు. రోగులకు అవసరమయ్యే పరికరాలు, మందుల వివరాలు తెలుసుకున్నారు. ఇటీవల ఎంజీఎంలో విద్యుత్ అంతరాయంపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. దవాఖానకు సంబంధించిన మిషనరీలకు గ్యారెంటీ ఉన్నా కంపెనీల వారు మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వెంటనే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. కాగా, ఎంజీఎం పిల్లల వార్డులో ల్యాబ్ ఉన్నా రక్త పరీక్షలు చేయడం లేదని పలువురు అటెండెంట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రోజూ వైద్యులు ప్రైవేట్ ల్యాబ్‌కే పంపిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు రాజేందర్‌రెడ్డి అధికారులతో మాట్లాడి పునరావృతం కావొద్దని హెచ్చరించారు. కాగా, మెడికల్ ల్యాబ్ బయో కెమిస్టి విభాగంలో కెమికల్ కొరత ఉన్నట్లు తెలిసింది. దీంతో కొందరిని క్యాజువాలిటీలోని ల్యాబ్‌కు, మరికొందరిని ప్రైవేట్‌కు ల్యాబ్‌లకు పంపిస్తున్నట్లు సమాచారం.

## 26న రెజ్లింగ్ అసోసియేషన్ సమావేశం

హనుమకొండ చౌరస్తా, మే 23 : తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఈ నెల 26వ తేదీన నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంఏ హఫీజ్‌ఖాన్, మహ్మద్ కరీం తెలిపారు. హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో మధ్యాహ్నం జరిగే ఈ సమావేశానికి 33 జిల్లాల రెజ్లింగ్ అసోసియేషన్ బాధ్యులు హాజరవుతున్నట్లు చెప్పారు.

## బండా ప్రకాశ్‌ను కలిసిన మెపా బాధ్యులు

న్యూశాయంపేట, మే 23 : మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ఆధ్వర్యంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్‌ను హనుమకొండలోని ఆయన నివాసంలో మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నైనాల గ్రామ ముదిరాజ్ కులపెద్దలు, మెపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట రమేశ్ కలిశారు. అనంతరం మెపా (ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ.. నైనాలలో పెద్దమ్మతల్లి గుడి, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలతో పాటు నెల్లికుదురులో చేపల మార్కెట్ ఏర్పాటు తదితర అంశాలపై చర్చించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు బత్తిని వెంకన్న, ఎన్ వెంకన్న, తోట యాకయ్య, తోట నర్సయ్య, మల్లయ్య, యాకయ్య, వీరస్వామి, గుట్టయ్య, అనిల్, సురేశ్, మల్లయ్య ఉన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పాయల్ శంకర్

## రాష్ట్రాన్ని దోచుకుంటున్న మంత్రులు

- ఆరు గ్యారెంటీలతో మోసం
- బీజేపీ నాయకుడు పాయల్ శంకర్

వరంగల్, మే 23 : ఢిల్లీకి కప్పం కట్టేందుకు రాష్ట్రాన్ని మంత్రులు దోచుకుంటున్నారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే, శాసనసభ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ ఆరోపించారు. గురువారం హనుమకొండలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారన్నారు. ఆరు నెలల గడుస్తున్నా గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రశ్నించే గొంతుక అని గొప్పలు చెప్పుకుంటున్న తీన్మార్ మల్లన్న ఆరు గ్యారెంటీల అమలుపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. రెండు నాల్కలతో మాట్లాడే మల్లన్నకు పట్టభద్రులు ఎందుకు ఓటెయ్యాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి.. నీకు చిత్తశుద్ధి ఉంటే అమలుకు సాధ్యం కాని హామీలు ఎలా ఇచ్చావని ప్రశ్నించారు. అంగన్‌వాడీలకు రూ.18 వేల వేతనం ఇస్తామని, ఇప్పుడు అమలు చేయడం లేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.14వేల కోట్ల అప్పులు చేసిందని ఆయన అన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎన్ఎస్ ప్రభాకర్, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సభ

దామెర, మే 23 : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం జరుగుతుందని ఎంపీడీవో గుమ్మడి కల్పన గురువారం తెలిపారు. ఎంపీపీ కాగితాల శంకర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఎంపీటీసీలు, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

## శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గీసుగొండ, మే 23 : గీసుగొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఖోఖో శిక్షణ శిబిరాన్ని గురువారం జిల్లా యూత్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అధికారి టీవీఎల్ సత్యవాణి సందర్శించారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శిబిరం నిర్వాహకుడు రాంబాబు పాల్గొన్నారు.

## అందుబాటులో జీలుగ విత్తనాలు

ఐనవోలు, మే 23 : జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు ఏవో కవిత తెలిపారు. ఐనవోలు, పంథినిలోని ఆగ్రోస్ కేంద్రాల నుంచి రైతులు తీసుకెళ్లాలని కోరారు. కాగా, గతంకంటే 30 కేజీల జీలుగ బస్తాకు రూ. 273 ఆదనంగా రైతులు చెల్లించాల్సి వస్తున్నది. గత ప్రభుత్వం 65 శాతం రాయితీ ఇవ్వగా.. కాంగ్రెస్ ప్రభుత్వం 60 శాతమే ఇస్తున్నదని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## 19 మందికి జరిమానా

కాశీబుగ్గ, మే 23 : వరంగల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 19 మందికి రూ. 18 వేల జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. అలాగే, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఇద్దరికి మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి వెయ్యి రూపాయల జరిమానా విధించారన్నారు.

## మార్కెట్‌లో మిర్చి బస్తా చోరీ

కాశీబుగ్గ, మే 23 : వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని మిర్చి యార్డులో గురువారం కరీంనగర్ జిల్లా పెద్దంపేట కాల్వ శ్రీరాంపూర్‌కు చెందిన రైతు కొమురయ్య 42-తేజ రకం మిర్చి బస్తా చోరీకి గురైంది. అధికారులతో పాటు కార్యదర్శికి ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతులు తెలిపాడు.

## కుటుంబ సభ్యులకు వృద్ధుడి అప్పగింత

ఖిలావరంగల్, మే 23 : ఇంటిని నుంచి తప్పిపోయి రైల్వేస్టేషన్‌కు వచ్చిన వృద్ధుడిని వరంగల్ ఆర్పీఎఫ్ పోలీసులు గురువారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. రంగారెడ్డి జిల్లా జగద్గిరిగుట్టకు చెందిన పార్సీ మనోహర్(85) మానసిక పరిస్థితి సరిగా లేక ఇంటి నుంచి బయల్దేరి వరంగల్ రైల్వేస్టేషన్‌కు ఈ నెల 22న చేరుకున్నాడు. అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో ఆర్పీఎఫ్ పోలీసులు గుర్తించి అతడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు వృద్ధుడి వారికి అప్పగించినట్లు ఆర్‌పీఎఫ్ పోలీసులు తెలిపారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతు చేయరూ..

చెన్నారావుపేట, మే 23 : విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పాడై నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం అక్కల్‌చెడకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌పై అధారపడి పలువురు రైతులు వ్యవసాయం చేస్తున్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టకపోతే లోడ్ పెరిగి మరో ట్రాన్స్‌ఫార్మర్ కూడా పాడయ్యే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.

నిరుపయోగంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

## గంజాయి పట్టివేత

భూపాలపల్లి రూరల్, మే 23 : భూపాలపల్లి పీఎస్ పరిధిలో 1.100 కేజీల గంజాయిని గురువారం పట్టుకున్నట్లు సీఐ నరేశ్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని 5 ఇంక్లైన్ ఆర్చీ వద్ద నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై సుధాకర్, సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో హనుమకొండ జిల్లా కమలాపురం మండలం శనిగరం గ్రామానికి చెందిన నిగ్గుల రాజు బైక్‌పై వస్తూ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా అతడిని పట్టుకొని తనిఖీ చేయగా 1.100 కేజీల ఎండు గంజాయి లభించిందని తెలిపారు. నడికూడ మండల కేంద్రానికి చెందిన కుమ్మరి నాగరాజు అలియాస్ రాజు వద్ద కొనుగోలు చేసినట్లు రాజు చెప్పగా, ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని, పూర్తి విచారణ చేస్తున్నామని సీఐ వివరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722

**శుభవార్త**
★**18 సంవత్సరాల** వయసు నిండిన ప్రతి ఒక్కరికి జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం కలదు. ఆసక్తి గలవారు వెంటనే సంప్ర|| సెల్: 90599 62194.
NTK-311374

**HOUSE FOR SALE**
★WGL, కొత్తవాడ, లక్ష్మీ గార్డెన్స్ దగ్గర 182 గ.ల.E/F ఇల్లు G.F 1BHK+2BHK, 1st ఫ్లోర్ 2BHK+2BHK, 2nd Floor, 1BHK పార్కింగ్ G.F. కార్ @3 Bikes,1బోర్, WMC వాటర్. సంప్ర|| 9490421153, 9652979107
KMM_11663

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

## బ్రహ్మోత్సవాలు

హనుమకొండ చౌరస్తా, మే 23 : హనుమద్గిరి ఆంజనేయ స్వామి గుడిలో బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి జూన్ 1 వరకు జరుగుతాయని ఆలయ కమి టీ సభ్యులు అధ్యక్షుడు గందె కృష్ణ, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి కుమార్ తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యవర్గ సభ్యులు కర్రు దశరథ్‌కుమార్, గండ్రతి సుధాకర్, గుండు శంకర్, సీత సమ్మయ్య, నరసింహస్వామి, రాజు, మహేందర్, ఆలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యులు పాల్గొన్నారు.

## డీజిల్ లోకో షెడ్‌లో తనిఖీలు

కాజీపేట, మే 23 : కాజీపేట డీజిల్ లోకో షెడ్‌ను సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌కు చెందిన చీఫ్ ఎలక్ట్రికల్ లోకోమోటివ్ ఇంజినీర్ (సీఈఎల్ఈ) సీబీఎస్ రాథోడ్ గురువారం తనిఖీలు నిర్వహించారు. షెడ్డు కార్మికుల సమస్యలపై ఆరా తీశారు. ఆయన వెంట సీనియర్ డీఎంఈ స్వరాజ్ కుమార్ ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు

## విద్యావంతుడు .. బ్లాక్ మెయిలర్‌కు మధ్య పోటీ

**మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు**

హనుమకొండ, మే 23 : వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక విద్యావంతుడు, బ్లాక్ మెయిలర్‌కు మధ్య జరుగుతున్నదని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు అన్నారు. రాకేశ్‌రెడ్డికి మద్దతుగా గురువారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్‌తో కలిసి నక్కలగుట్టలోని మారుతీ టవర్స్‌లో జిల్లా అపార్ట్‌మెంట్స్ అధ్యక్షుడు రెంటాల కేశవరెడ్డి అధ్యక్షతన పట్టభద్ర ఓటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌రావు, దాస్యం మాట్లాడుతూ.. అపార్ట్‌మెంట్లలో ఎక్కువ సంఖ్యలో పట్టభద్రులు ఉంటారని, ఆలోచించి బీఆర్ఎస్ అభ్యర్థికి మెదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నడుముల విజయ్ కుమార్, జిల్లా అపార్ట్‌మెంట్ సలహాదారులు గుర్రాల ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కృపాకర్‌రావు, శ్రీనివాసరెడ్డి, జాయింట్ సెక్రటరీ కొమురవెల్లి శ్రీనివాస్, రాజస్వామి, దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్వీ నాయకుడు వీరేందర్ పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల్లో వేగం పెంచాలి

**గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

వరంగల్, మే 23 : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, బడులు తెరిచే నాటికి పనులను పూర్తి చేయాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. గురువారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. 85 పాఠశాలల పనుల స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. పనులు పెండింగ్ ఉన్న పాఠశాలల జాబితా అందజేయాలన్నారు. హనుమకొండ, వరంగల్ జిల్లా పరిధిలోని పాఠశాలలో పూర్తి చేయాల్సిన ఎలక్ట్రికల్ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. యంత్రాలు పోలేని ప్రాంతాల్లో మ్యానువల్‌గా పూడికతీత పనులు చేయాలన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పూడికతీత పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. హనుమకొండ ప్రాంతంలో పూడికతీత పనులు ఆశాజనకంగా సాగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో ఎస్ఈ కృష్ణారావు, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, సంజయ్‌కుమార్, డీఈలు రవికుమార్, సంతోష్‌బాబు, శివానంద్, రంగారావు, రవికిరణ్, సారంగం, అజ్మీరా శ్రీకాంత్, ఎంఈవో విజయకుమార్, ఎంఎన్‌వో అశోక్‌కుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాల కోసం ఆందోళన బాట

**నేడు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల ధర్నా**

వరంగల్, మే 22 : వైద్య,ఆరోగ్య శాఖలో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) స్కీంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు ఆందోళన బాట పట్టనున్నారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కొన్ని నెలలుగా ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నెల 24న రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు హనుమకొండ డీఎంహెచ్‌వోకు ధర్నా నోటీసులు అందజేశారు. ఆర్‌బీఎస్‌కే డాక్టర్లు, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, అర్బన్ హెల్త్ సెంటర్లలో సపోర్టింగ్ స్టాఫ్, డీఈవో, కాంటిజెంట్ వర్కర్స్, ఫార్మాసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్స్, స్టాఫ్ నర్సులకు మూడు నెలలుగా వేతనాలు, 8 నెలల పీఆర్‌సీ ఏరియర్స్ పెండింగ్‌లో ఉండడంతో ఆందోళన బాట పడుతున్నారు. జిల్లా స్థాయి అధికారులు పలుమార్లు వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేదని, కరోనా సమయంలో ప్రజలకు ఆరోగ్య సేవలందించామని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఉద్యోగులు అంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా18వేల మంది ఉద్యోగులు ఈ ధర్నాలో పాల్గొననున్నా రు.

## విత్తన దుకాణాల్లో తనిఖీలు

నర్సంపేట, మే 23 : పట్టణంలోని విత్తన దుకాణాల్లో ఏవో కృష్ణకుమార్ గురువారం తనిఖీలు నిర్వహించారు. డీలర్లు కృత్రిమ కొరత సృష్టించి విత్తనాలను ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఏఈవోలు అశోక్, భరత్ తదితరులు ఉన్నారు.

## చికిత్స పొందుతూ కార్మికుడి మృతి

గీసుగొండ, మే 23 : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం గ్రామంలోని సిమెంటు ఇటుకల తయారీ ఫ్యాక్టరీలో మహారాష్ట్రకు చెందిన జిలేంద్ర రుషీ షిండే (35) పని చేస్తుండేవాడు. ఈ మధ్య తాగుడుకు బానిసయ్యాడు. ఈ నెల 20న బహిర్భూమికి వెళ్లిన అతడు తిరిగి రాకపోవటంతో తోటి కార్మికులు చుట్టుపక్కల వెతకగా ధర్మారం శివారులోని దాబా పక్కన పడిపోయి ఉన్నాడు. వెంటనే ఎంజీఎం దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు సీఐ పవన్‌కుమార్ తెలిపారు. మృతుడి బావ విఠల్‌గోవిందా వగడే ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

**ప్రమాదవశాత్తు ఆపరేటర్..**

కాకతీయ టెక్స్‌టైల్ పార్కు గణేశా ఎకోటెక్ కంపెనీలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన మంజునాథ్ యాదవ్ (28) కంపెనీలో ఆపరేటర్‌గా పనిచేస్తుండేవాడు. గురువారం కంపెనీలో పని చేస్తుండగా, జారీ పీఎస్ఎఫ్ మిషన్‌లో పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కొంతకాలంగా కంపెనీలో పలువురు కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నా ఎవరూ పట్టించుకోవటం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతదేహన్ని ఎంజీఎం దవాఖాన మార్చురీలో ఉంచామని పోలీసులు తెలిపారు. అతడి కుటుంబసభ్యులకు సమాచారం అందించామన్నారు. వారు వచ్చిన తర్వాత కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

**ముగ్దుంపురం గ్రామంలో ఒకరు..**

నర్సంపేటరూరల్ : దవాఖానలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన ముగ్దుంపురంలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన తోట రాజు(40) భార్య పదేళ్లుగా కాపురానికి రావడం లేదు. దీంతో మనస్తాపం చెందిన రాజు బుధవారం గ్రామ శివారులో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తండ్రి తోట భిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు : కలెక్టర్

హనుమకొండ, మే 23 : రైతులకు నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్‌లో వ్యవసాయం, పోలీస్ శాఖ అధికారులు, విత్తన వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విత్తనాలను నిర్దేశించిన ధరలకు మాత్రమే అమ్మాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. తెల్ల గుడ్డ సంచుల్లో ప్యాకింగ్ చేసిన, ప్యాకింగ్ లేని విత్తనాలను విక్రయించే వారితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా పత్తి, మిరపలోనే నకిలీ విత్తనాలు ఎక్కువగా ఉంటాయన్నారు. విత్తన సరఫరా నుంచి పండిన పంట సేకరించడం వరకు రైతుల శ్రేయస్సు, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ బారి, వ్యవసాయ శాఖ జేడీ రవీందర్ సింగ్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

హనుమకొండ, మే 23 : బాలసముద్రంలోని సాయిబాబా మందిరంలో ఆదిత్య బిర్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్మైల్ ఫౌండేషన్ మొబైల్ హెల్త్ కేర్ నిర్వహిస్తున్న ఉచిత మొబైల్ సేవలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని మందిరం చైర్మన్ మతుకుపల్లి హరగోపాల్ అన్నారు. గురువారం మందిరంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కమలాకర్ పర్యవేక్షణలో డాక్టర్ సిద్ధార్థ భక్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆలయ ధర్మకర్తలు సదానందం, నిమ్మల శ్రీనివాస్, వీ రమేశ్, సిబ్బంది సోఫియా, సైమన్ పాల్గొన్నారు.

## ముగ్గురిపై కేసు నమోదు

కాశీబుగ్గ, మే 23 : ముగ్గురిపై మట్టెవాడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైనట్లు తెలిపారు. ఆటోనగర్ జీడబ్ల్యూఎంసీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో గత ఏడాది ప్రైవేట్ యాడ్స్ వారు కొన్ని ఇనుప పైపులను వదిలేసిపోయారు. వాటిని 23వ డివిజన్ జవాన్ ఉస్మాన్, ట్రాక్టర్ డ్రైవర్ గణేశ్, మరో జవాన్ శ్రవణ్ అందులో ఐదు పైపులను ఇనుప సామను షాపులో అమ్ముకున్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎల్లస్వామి ఫిర్యాదు మేరకు పోలీసులు రికవరీ చేసి వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

# ప్రపంచానికి మార్గం చూపిన మహనీయుడు బుద్ధుడు

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్**

హనుమకొండ, మే 23 : ప్రపంచానికి మార్గాన్ని చూపిన భగవాన్ బుద్ధుడు పుట్టిన దేశంలో ఉన్నందుకు ఎంతో గర్వంగా ఉందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ అన్నారు. గురువారం హనుమకొండ అంబేద్కర్ జంక్షన్‌లో భారతీయ బౌద్ధ మహసభ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి తరాల సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన బుద్ధ జయంతి కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ముందుగా బుద్ధుడి విగ్రహం ఎదుట ఏర్పాటు చేసిన పంచశీల జెండాను ఆవిష్కరించి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వరంగల్‌లో బౌద్ధాన్ని ప్రచారం చేసిన ప్రజారత్న బొమ్మల్ల కట్టయ్య సేవలు వెలకట్టలేనివన్నారు. జగన్‌మోహన్, వెంకట్, బీఎస్ఐ రాష్ట్ర ఈసీ మెంబర్ కుమ్మల సురేందర్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సెక్రటరీ సింగారపు రవి ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటస్వామి, ఉమెన్స్ ఫెడరేషన్ అధ్యక్షురాలు టీ రాజమణి తదితరులు పాల్గొన్నారు.

**బుద్ధుడి బోధనలు ఆచరణీయం**

కరీమాబాద్/నెక్కొండ : బుద్ధుడి బోధనలు ఆచరణీయమని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల్ల అంబేద్కర్ అన్నా రు. కరీమాబాద్‌లో గురువారం వైశాఖ బుద్ధ జయం తి నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మల్ల అంబేద్కర్ మాట్లాడుతూ బుద్ధుడు యువతకు ఆదర్శప్రాయుడన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా బుద్ధుడి చిత్రపటానికి పూలమాల వేసి బుద్ధ వందనం చేశారు. కార్యక్రమంలో బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నేతలు పాల్గొన్నారు. అలాగే, నెక్కొండలోని అంబేద్కర్ భవనంలో బుద్ధ జయంతిని బీఎస్ఐ మండల ఇన్‌చార్జి గారె శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

బుద్ధుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లిదయాకర్‌రావు తదితరులు

**ఆర్ట్స్ కాలేజీలో బుద్ధపూర్ణిమ వేడుకలు**

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ కాలేజీలో గురువారం ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షతన బుద్ధపూర్ణిమ నిర్వహించారు. బుద్ధ విగ్రహానికి పూలమాల వేశారు. సమాజంలో మానవీయ విలువలను పెంపొందించడంలో బుద్ధుడి బోధనలు ఎంతగానో దోహదపడ్డాయన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రమేశ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సరళాదేవి పాల్గొన్నారు. 5వ డివిజన్‌లోని హనుమాన్‌నగర్ ఫేజ్-1 కాలనీలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుద్ధపూర్ణిమ కార్యాక్రమం నిర్వహించారు. మొట్ల మనోహర్, కుమార్‌రెడ్డి, మాధారపు ఉదయ్‌కిరణ్, రాజ్‌కుమార్, వెంకటేశ్, రవికిరణ్, భిక్షపతి, నరేశ్, మనోజ్ పాల్గొన్నారు.